ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5 కర్ణాటక వార్తలు
సోమవారం 31 మార్చి 2025

వీధికుక్కల దాడిలో బాలుడి మృతి

రాయచూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాయచూరు జిల్లా లింగసుగూరు తాలూకా కసబా లింగసుగూరులో ఉగాది పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు సిద్ధు బీరప్ప ఆదివారం ఆరు బయట ఆడుకుంటుండగా గుంపుగుంపుగా వచ్చిన వీధి కుక్కలు దాడి చేసి ఇష్టారీతిన కాటు వేశాయి. బాలుడిని చికిత్స కోసం బాగలకోటకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. వీధికుక్కల నియంత్రణలో విఫలమయ్యారంటూ గ్రామస్థులు అధికారులు, ప్రజా ప్రతినిధులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా..
మహదేశ్వరుడి రథోత్సవం

బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): చామరాజనగర జిల్లా హనూరు తాలూకాలో వెలసిన మలెమహదేశ్వర కొండలు శివనామస్మరణతో మార్మోగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మలెమహదేశ్వరస్వామి ఆదివారం రథోత్సవం వైభవంగా సాగింది. ఆదివారం ఉదయం 8-9 గంటల మధ్య వేలాదిమంది భక్తుల నడుమ రథోత్సవం జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతోపాటు తమిళనాడునుంచి కూడా పెద్దఎత్తున భక్తులు వచ్చారు. సాలూరు బృహన్మఠం అధ్యక్షుడు శాంతిమల్లికార్జునస్వామి, బేడగంపన అర్చకుల ఆధ్వర్యంలో హోమాలు జరిగాయి. పులివాహనం, బసవ వాహనం, రుద్రాక్ష వాహనోత్సవాలు జరిగాయి. వీరగాన, సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగాయి.

టి నరసీపురలో...

మైసూరు జిల్లా టి నరసీపురలోని త్రివేణిసంగమంలో ఉగాది జాతర జరిగింది. భక్తులు త్రివేణిసంగమంలో స్నానం చేసి పూజల్లో పాల్గొన్నారు. మైసూరు, మండ్య, చామరాజనగర జిల్లాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.


మహదేశ్వరస్వామి ఊరేగింపు

రేపు కాలువలకు నీటి విడుదల

- లభ్యత ఆధారంగా పరిమితులు
- టీబీ బోర్డు అధికారుల నిర్ణయం


బళ్లారి గాంధీనగర్, మార్చి30(ఆంధ్రజ్యోతి):తుంగ్రభద్ర ప్రాజెక్టు పరిధిలోని కుడి, ఎడమ కాల్వలకు నీరు విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. విజయనగర, బళ్లారి జిల్లా ఆయకట్టు ప్రాంతాల రైతులు విత్తన ప్రక్రియ ఆలస్యమైన తరుణంలో రబీ సీజన్‌లో సాగుచేసిన పంటల సంరక్షణ కోసం జలాశయంలో లభ్యమున్న నీటి ప్రమాణం ఆధారంగా తాగు, సాగు నీటి విడుదలకు వేళాపట్టి సిద్ధం చేసినట్లు మునిరాబాద్‌కు చెందిన తుంగభద్ర ప్రాజెక్టు సర్కిల్ పరిధిలోని నీటిపారుదల నిగమ సూపరెంటెండెంట్ ఇంజనీరు, తుంగభద్ర ప్రాజెక్టు, విజయనగర కాలువల నీటి పారుదల సలహా సమితి సభ్యులు, కార్యదర్శి ఎల్.బసవరాజు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర కన్నడ సాంస్కృతిక శాఖ, కొప్పళ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, నీటి పారుదల సలహా సమితి అధ్యక్షులు శివరాజ్ ఎస్.తంగడిగి అధ్యక్షతన జరిగిన 123వ అత్యవసర నీటి పారుదల సలహా సమితి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. సభ తీర్మానం మేరకు తుంగభద్ర ఎడమ ప్రధాన కాలువకు ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు తాగునీటితో చేరి పంటల సంరక్షణకు కోసం 3వేల క్యూసెక్కులు సరఫరా చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా విజయనగర ఎడమ కాలువలకు ఏప్రిల్ 11వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు 150 క్యూసెక్కులు, డిస్ట్రిబ్యూటరీ కాలువలకు ఏప్రిల్ 1 నుండి 11వ తేదీ ఏప్రిల్ వరకు నీటి లభ్యత బట్టి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తుంగభద్ర కుడి దిగువ కాలువలకు నీటి లభ్యతను బట్టి ఏప్రిల్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు తాగునీటితో చేరి పంటల సంరక్షణకు 450 క్యూసెక్కులు విడుదల చేస్తారు. రాయ బసవణ్ణ కాలువలకు 1 నుంచి మే 31 వ తేదీ వరకు నీటి లభ్యత ఆధారంగా 200 క్యూసెక్కులు చొప్పున విడుదల చేయాలని నిర్ణయించారు. నది ద్వారా సుమారు 90 క్యూసెక్కుల చొప్పున ఫ్యాక్టరీల కోసం నీటిని విడుదల చేస్తారు. రైతుల డిమాండ్ నేపథ్యంలో తుంగభద్ర జలాశయంలో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటల సంరక్షణ, తాగునీటితో చేరి విడుదల చేస్తున్నట్లు, ఈ కారణంగా రైతులు సాగునీటిని మితంగా ఉపయోగించాలని ఈ సందర్భంగా మనవి చేశారు. అధికృత ఆయకట్టు ప్రాంతంలో నిర్ణీత పంటలను మాత్రమే సాగుచేసి నీటి నిర్వహణకు సహకరించాలని రైతులను ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు కోరారు. రైతులు, గ్రామీణులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చలో ఢిల్లీ

- 2న ఢిల్లీకి సీఎం సిద్దరామయ్య
- అందరి చూపూ ఆ వైపే..
- క్యాబినెట్ విస్తరణ.. నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ.. హనీట్రాప్ వివాదంపై చర్చించే అవకాశం



బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సీఎం ఢిల్లీ టూర్‌పై ఆశలు పెరిగిపోయాయి. అధికార కాంగ్రెస్‌లో బెంబేలెత్తించిన హనీట్రాప్ అంశంపై అధిష్ఠానం జోక్యం చేసుకున్న తరుణంలోనే ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఢిల్లీ పర్యటనకు వెళ్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. మోకాలినొప్పికి చికిత్స జరిపించుకున్న సీఎం రెండు నెలలుగా బెంగళూరు వీడి ఎక్కడికి వెళ్లలేదు. ఏప్రిల్ 2న ఢిల్లీ వెళ్లనున్నారు. కర్ణాటక భవన్ 'కావేరి' ప్రారంభోత్సవం కార్యక్రమంలో హాజరయ్యేందుకు ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. ఒకటి రెండు రోజులు అక్కడే గడిపే అవకాశాలు ఉన్నాయి. అధికార కాంగ్రెస్‌లో అల్లకల్లోలం అనిపించేలా హనీట్రాప్ అంశం సాగుతోంది. ఈ అంశంపై మరింత ముందుకు వెళ్లకుండా ఇటీవలే అధిష్ఠానం జోక్యం చేసుకుంది. అయినా పలు వివాదాస్పద అంశాలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. శాసనసభ సమావేశాలలోనే సహకార శాఖ మంత్రి రాజణ్ణ హనీట్రాప్‌కు గురయ్యానని రెండుసార్లు ఇబ్బంది పడ్డానని వీటి వెనుక సూత్రధారులు, పాత్రధారులను తేల్చాలని వివరించారు. ఆ తర్వాత హోం మంత్రి పరమేశ్వర్‌కి రెండు పేజీల సుదీర్ఘమైన లేఖ అందించారు. అందుకు అనుగుణంగానే సీఐడీ ద్వారా దర్యాప్తునకు రంగం సిద్ధమైంది. మంత్రి రాజణ్ణ కుమారుడు, ఎమ్మెల్సీ రాజేంద్ర తనను హత్యచేసేందుకు కుట్ర పన్నారని డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఏకంగా 70 లక్షల రూపాయలు సుపారీ ఇచ్చారని ఆరోపించారు. ఇప్పటికే ఐదుగురు అనుమానితుల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు. మంత్రి, మంత్రి కుమారుడు ఎమ్మెల్సీకి రక్షణ లేకుండా పోతోందని ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. ఏదైనా వివాదం వస్తే సాధారణంగా ప్రతిపక్షాలు లేదా ఇతర కక్షలు ఉంటాయనేది తెలిసిందే. కానీ సొంతపార్టీకి చెందిన కీలకనేతలే కుట్ర పన్నారనే ఆరోపణలు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఒకరకంగా పార్టీలో రెండు గ్రూపులుగా మారి తారస్థాయికి ఆరోపణలు చేసుకునే పరిస్థితికి చేరాయి. మరోవైపు రెండు నెలల క్రిందటే క్యాబినెట్ విస్తరణ అంశం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సూత్రప్రాయంగా అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఇంతకాలం బడ్జెట్, శాసనసభ సమావేశాలు ఉన్నందున విస్తరణ అంశం తెరపైకి రాలేదు. పైగా రెండు నెలలుగా సీఎం బెంగళూరు వీడే పరిస్థితి లేకపోవడంతో ఎవరూ క్యాబినెట్ విస్తరణపై డిమాండ్ చేయలేదు. తాజాగా సీఎం ఢిల్లీ వెళ్తున్న తరుణంలో క్యాబినెట్ విస్తరణ అంశం చర్చకు వస్తుందని భావిస్తున్నారు. మరోవైపు విధానపరిషత్‌లో నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసే విషయమై రెండు నెలలుగా చర్చ సాగుతోంది. వీటన్నింటికీ పరిష్కారం సీఎం పర్యటనలో తేలనుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎంతోపాటు డీసీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్తున్నారు. కొందరు క్యాబినెట్ నుంచి వైదొలగుతారనే చర్చలు సాగుతుండగా మరికొందరు క్యాబినెట్‌లో అవకాశం ఉంటుందని ప్రయత్నిస్తున్నారు. కాగా ఢిల్లీలో రూ.138 కోట్లతో అత్యాధునిక సౌలభ్యాలతో కర్ణాటక భవన్-1 కావేరిని నిర్మించారు. ఏప్రిల్ 2న ఈ భవనం ఘనంగా ప్రారంభించనున్నారు.



రాణి చెన్నమ్మ సమాధిని
జాతీయస్మారకంగా గుర్తించండి

- ప్రధాని మోదీకి సీఎం లేఖ

బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సమరయోధురాలు కిత్తూరు రాణిచెన్నమ్మ సమాధిని జాతీయస్మారకంగా ప్రకటించాలని సీఎం సిద్దరామయ్య ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి శనివారం లేఖ రాశారు. బెళగావి జిల్లా బైలహొంగల తాలూకా వీరరాణి చన్నమ్మ సమాధి ప్రాంతాన్ని పరిశీలించేందుకు సంస్కృతి మంత్రిత్వశాఖ, పురావస్తుశాఖలకు మార్గదర్శకాలు ఇవ్వాలని లేఖలో ప్రస్తావించారు. వసహతుషాహి పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం జరిపిన దేశ తొలి మహిళ కిత్తూరు రాణిచన్నమ్మకు దేశచరిత్రలో మహత్తరమైన స్థానం ఉందని రాశారు. సమాధి స్థలాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగి ఉందని వివరించారు. ప్రాచీన స్మారకాలు, పురావస్తు స్థలాల చట్టానికి అనుగుణంగా రాణి చన్నమ్మ స్మారకాన్ని చేర్చాలని లేఖలో కోరారు.

219 మంది పోలీసులకు ముఖ్యమంత్రి పతకాలు

బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నక్సల్స్ పూర్తిగా లొంగిపోయేందుకు కీలకపాత్ర వహించిన నక్సల్స్ నిరోధక దళ అధికారులతోపాటు 219మంది పోలీసు అధికారులు, సిబ్బందికి 2024 సంవత్సరానికి సంబంధించి ముఖ్యమంత్రి పతకాలను ప్రకటించారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం చీఫ్ హేమంత్ నింబాళ్కర్, ఇంటెలిజెన్స్ విభాగం అదనపు డైరెక్టర్ డాక్టర్ వైఎస్ రవి కుమార్, జాయింట్ డైరెక్టర్ సుధీర్‌కుమార్ రెడ్డి, హరిరామ్‌శంకర్, నక్సల్స్ నియంత్రణ దళం ఎస్పీ జితేంద్ర ధామ, ఇంటెలిజెన్స్ అధికారి ప్రకాశ్ వి కరిగారతోపాటు నక్సల్స్ నియంత్రణ దళంలో సేవలందించిన 22మందిని ఎంపిక చేశారు. అత్యుత్తమ సేవలు పరిగణించి మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్, బెంగళూరు గ్రామీణ ఎస్పీ సీకే బాబాతోపాటు 187మంది అధికారులు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలకు ఎంపిక చేశారు.

ఊరూరా ఉగాది సంబరాలు..!


అలంకరణలో బళ్లారి మిల్లర్‌పేట ఆంజనేయుడు


రాఘవేంద్ర స్వామి మఠంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


విజయనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు


బళ్లారి కనకదుర్గమ్మను దర్శించుకుంటున్న భక్తులు

బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రమంతటా ఉగాది పండుగ సందడిగా సాగింది. అభ్యంగన స్నానాలు చేసి కొత్తబట్టలతో పూజలు నిర్వహించి కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటా పిండివంటలు తయారు చేసుకుని దేవుళ్లకు నైవేద్యంగా సమర్పించి భక్తిని చాటుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో పూర్వీకులను స్మరించుకునేలా వారి చిత్రపటాలకు పూజలు జరిపారు. మరోవైపు సమాధులకు పూజలు చేశారు. పల్లె, పట్టణం తేడాలేకుండా ప్రతిచోటా గ్రామీణ క్రీడలు, ఉత్సవాలు, ఊరేగింపులు కొనసాగాయి. నగరంలోని వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు జరిగాయి. కొన్ని చోట్ల ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. రాఘవేంద్ర స్వామి మఠంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.


పూజలందుకుంటున్న బనశంకరి అమ్మవారు

నేడు ఈద్-ఉల్-ఫితర్

- రంజాన్ వేడుకలకు సిద్ధమైన ముస్లింలు

బెంగళూరు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ముప్పై రోజుల ఉపవాసదీక్షలు చేసిన ముస్లింలు సోమవారం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ఆదివారం రాత్రి నెలవంక దర్శనం ఇవ్వడంతో సోమవారం రంజాన్ జరుపుకొనేలా ముతవల్లీలు సూచించారు. ఇఫ్తార్ విందు తర్వాత మసీదులలో జరిగిన ప్రార్థనల్లో పండుగ జరుపుకొనేలా సూచించారు. దీంతో రంజాన్‌కు ముస్లింలు సిద్ధమయ్యారు. ఉడుపి, దక్షిణకన్నడ, ఉత్తరకన్నడ జిల్లాల్లోనూ సోమవారం రంజాన్ పండుగ జరగనుంది. సాధారణంగా సౌదీ అరేబియా సూచనలకు అనుగుణంగా ఈ మూడు జిల్లాల్లో పండుగ జరుపుకొనే విధానం ఉంది. ఆ ప్రాంతంలోనూ నెలవంక దర్శనమివ్వడంతో రాష్ట్రమంతటా ఒకేరోజున రంజాన్ ఆచరించనున్నారు. పండుగ సందర్భంగా కొనుగోళ్లకు ముస్లిం వర్గాలు ఆసక్తి చూపారు. దీంతో శివాజినగర్, కమర్షియల్‌స్ట్రీట్, జయనగర్ 4వ బ్లాక్, ఇందిరానగర్‌తోపాటు నగరంలోని పలు ప్రాంతాల మార్కెట్‌లు కిటకిటలాడాయి. రాత్రి పొద్దుపోయేదాకా సందడి నెలకొంది. హుబ్బళ్ళి-ధారవాడ, బీదర్, కలబురగి, బెళగావి, కోలారు, చిక్కబళ్ళాపుర తదితర జిల్లాల్లో పండుగ ఉత్సాహం కనిపించింది. మరోవైపు సోమవారం ఉదయం నుంచే ఈద్గాలలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొంటున్నందున ఈద్గా మైదానాలతోపాటు మసీదుల వద్ద ప్రత్యేక పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లింలకు సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్, శాసనసభ స్పీకర్ యూటీ ఖాదర్, వక్ఫ్ శాఖ మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్‌తోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బళ్లారిలో..

బళ్లారి సిటీ,(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ వేడుకలకు సర్వం సిద్ధమయ్యింది. మసీదుల్లో ప్రార్థనలకు ముస్లింలు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. బళ్లారి నగరంలోని పలు మసీదులు విద్యుత్ కాంతుల్లో దగదగ లాడుతున్నాయి. ఆదివారం బట్టల దుకాణాలు, మార్కెట్లు కొనుగోళ్లతో కిటకిటలాడాయి. నెలరోజులుగా ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలతో ఉపవాసాలు విరమించనున్నారు. ఆదివారం రాత్రి చంద్రుడిని చూడటానికి సమాజం ఎదురు చేస్తోంది. ధర్మనం పూర్తయిన వెంటనే దానధర్మాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పే ఈద్ ఉల్ ఫితర్ పండగను ప్రకటిస్తారు. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం జుమా అల్విదా 28వ తేదీన జరుపుకున్నారు.


విద్యుత్ కాంతుల్లో బళ్లారి మిల్లర్‌పేట మసీదు

వాటర్ ట్యాంకర్ రూ 600

- తాగునీటి ఎద్దడితో కుడితిని ప్రజలు విలవిల
- వేసవి ప్రారంభంలోనే చుక్కలు చూపిస్తున్న కష్టాలు
- అధికారులు, నేతలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం

8

జీప్యాట్ 2025

గ్రాడ్యుయేట్ ఫార్మసీ అప్టిట్యూడ్ టెస్ట్ (జీప్యాట్) 2025కి సంబంధించిన నోటిఫికేషన్‌ను 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎమ్ఎస్) విడుదల చేసింది. ఎంఫార్మసీ అడ్మిషన్స్ కోసం ఉద్దేశించిన ఈ కంప్యూటర్ బేస్డ్ ఎంట్రెన్స్ 2025 మే 25న జరుగుతుంది. 2025 ఏప్రిల్ 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ విండో ఓపెన్ అవుతుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు natboard.edu.in లింక్ యాక్టివేట్ అయిన తరవాత దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్ తరవాత, నాలుగు సంవత్సరాల ఫార్మసీ విద్య పూర్తిచేసుకున్న అభ్యర్థులు దరఖాస్తునకు అర్హులు. అభ్యర్థులకు ఎలాంటి వయో పరిమితి లేదు. మే 21న హాల్ టికెట్లు విడుదల చేస్తారు. మే 25న పరీక్ష కాగా, ఫలితాలను జూన్ 25న వెల్లడించే అవకాశం ఉంది. జీప్యాట్ అడ్మిషన్ ప్రొసీజర్ ప్రారంభం కంటే ముందే ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంటే బీఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.3500. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.2500. పూర్తి వివరాలకు ఎన్‌బీఈఎమ్ఎస్ వెబ్‌సైట్ చూడవచ్చు.

30 రోజుల్లో నీట్
ఇలా ప్లాన్ చేయండి



నీట్ పరీక్షకు దాదాపుగా ముప్పై రోజుల వ్యవధి ఉంది. ఈ సమయంలో విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన వ్యూహం అవసరం. మొత్తం 180 ప్రశ్నలతో నీట్ యూజీ ఉంటుంది. ఇందులో ఫిజిక్స్ 45, కెమిస్ట్రీ 45, బయాలజీ 90 ఉంటాయనే విషయం తెలిసిందే. ఇందులో సరైన సమాధానానికి 4 నాలుగు మార్కులు లభిస్తాయి. తప్పుగా రాసిన సమాధానానికి ఒక మార్కు మైనస్ చేస్తారు. పరీక్షకు సంబంధించి ఇలా మీదైన సొంత వ్యూహం రూపొందించుకోండి.

- 30 రోజులకు సంబంధించిన షెడ్యూల్‌ను మొదట ప్రిపేర్ చేసుకోండి. మూడు గంటలు ఫిజిక్స్, మూడు గంటలు కెమిస్ట్రీ, మూడు గంటలు బయాలజీకి కేటాయించండి.
- గత పరీక్షల ఆధారంగా అధ్యాయాల వెయిటేజీని విశ్లేషించండి. 2021 నుంచి 2024 వరకు పేపర్ల ట్రెండ్‌ను గమనించండి.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ సహా అన్ని సబ్జెక్టుల కాన్సెప్టులను ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల ఆధారంగా నేర్చుకోండి. ప్రతీ చాప్టర్‌కు షార్ట్ నోట్స్ ప్రిపేర్ చేసుకోండి.
- ప్రతీ సబ్జెక్టులోనూ ఎక్కువ వెయిటేజీ ఉన్న చాప్టర్లపై దృష్టి పెట్టండి. అలాగే ప్రతీ విద్యార్థి కొన్ని చాప్టర్లను సులభం అని భావిస్తారు. వాటిపై కూడా తప్పనిసరి దృష్టి సారించాలి.

> సొంతంగా చదువుకునే సమయంలో సందేహం వస్తే టెక్నాలజీపై ఆధారపడండి. అంతేతప్ప సందేహాన్ని తీర్చుకునే విషయంలో వాయిదా అనే మాటే వద్దు. యూట్యూబ్స్, సబ్జెక్ట్ వెబ్‌సైట్స్ ఉపయోగించుకోండి.

- రోజూ ఫిజిక్స్ ఫార్ములాలు రివిజన్ చేయండి. దీనితోపాటు 2021 నుంచి 2024 సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయండి. రోజుకు ఒక గంట అయినా ఈ పనిచేయాలి.
- ఫిజిక్స్ ప్రాబ్లమ్ సాధించే సమయంలో టైమ్ మేనేజ్‌మెంట్ పాటించండి. ఒక ప్రశ్నను ఒక నిమిషంలో పూర్తి చేసేలా ఉండాలి.
- ఫిజిక్స్‌లో రోజుకు కనీసం 30-40 ప్రశ్నలు పూర్తి చేసేలా చూసుకోండి.
- రోజులో మొదట ఫిజిక్స్ సబ్జెక్టు చదవడానికి ప్రాధాన్యం ఇవ్వండి. ఫ్రెష్ మైండ్‌తో ఎక్కువగా అర్థం అవుతుంది.
- కెమిస్ట్రీ విషయానికి వస్తే ఆర్గానిక్ కెమిస్ట్రీపై పట్టు సాధించండి. మెకానిజమ్స్ ప్రాక్టీస్ చేయండి. ఫ్లోచార్ట్స్ గుర్తుంచుకోండి.
- కెమిస్ట్రీ ఫార్ములా రివిజన్‌తోపాటు 2019 నుంచి 2024 వరకు ప్రశ్న పత్రాలపై పట్టుసాధించాలి.
- ఫిజికల్ కెమిస్ట్రీలలో బలమైన అంశాలపై దృష్టి సారించండి. ఉదాహరణకు ఇన్‌ఆర్గానిక్ కెమిస్ట్రీలో బలహీనంగా ఉంటే పీ-బ్లాక్ ఎలిమెంట్స్‌కో ఆర్డినేట్ కాంపౌండ్స్‌పై ఎక్కువ సమయం కేటాయించండి.
- బయాలజీ విషయానికి వస్తే ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు చదవండి. జన్యుశాస్త్రం, మానవ శరీర నిర్మాణ శాస్త్రం, బయోటెక్నాలజీ, పర్యావరణ శాస్త్రం మొదలైన వాటికి ఎక్కువ వెయిటేజీ ఉంటుంది.
- మెటీరియల్ చదివే సమయంలో రాసుకున్న షార్ట్‌నోట్స్ రివిజన్ సమయంలో బాగా ఉపయోగపడుతుంది. తరుచూ ఎంట్రెన్స్‌లో వచ్చే చాప్టర్లు ఎక్కువగా రివిజన్ చేయడాలి.
- ముఖ్యమైన డయాగ్రామ్ చదవండి. ప్రతీ డయాగ్రామ్ లేబుల్స్ క్షుణ్ణంగా పరిశీలించండి.
- బయాలజీ స్కోరింగ్ సబ్జెక్టు. అందుకే డిటైల్డ్‌గా చదవడానికి ప్రయత్నించండి.
- వీలయినన్ని మాక్ టెస్ట్‌లు రాయండి. దీంతో ఏయే చాప్టర్లపై పట్టు ఉందో అర్థం అవుతుంది. అలాగే టైమ్ మేనేజ్‌మెంట్ టెక్నిక్ తెలుస్తుంది.
- నా ప్రిపరేషన్ సరిగా లేదేమో లేదా సరిపోలేదేమో అనే భావనకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాసంతో ఉండండి.

- డా. కిషన్ రావు టంకశాల
సంజీవని మెడికల్ అకాడమి



The Cadence Program



The Cadence Scholarship Program 2025-26 provides financial assistance to Indian nationals pursuing undergraduate and professional courses in select regions (Delhi NCR, Bangalore, Pune, Ahmedabad, or Hyderabad).

Eligibility: Must be an Indian national residing and studying in one of the eligible regions. For undergraduate courses, applicants should have passed Class 12 with a minimum overall score of 60% (current Class 12 students may apply based on previous records). Must come from a lower-income group. Preference will be given to STEM students, female students, and eligible specially-abled or transgender candidates.

Prizes & Rewards: Financial support for covering key educational expenses.

Last Date to Apply : 31-05-2025

Application mode : Online applications only

Short Url: www.b4s.in/aj/TCSP5

The Doon School Scholarship

The Doon School Scholarship Examination (DSSE) is an annual entrance exam conducted by the Doon School, Dehradun, Uttarakhand. The scholarship exam is open to male students entering Class 7 or 8, whose families may find it difficult to pay the school fees.

Eligibility: This is open to Indian male students. Applicants must be between 11 to 13 years old as of 30th September 2025. Students must be promoted to Class 7 or 8 in the upcoming academic year.

Prizes & Rewards : An opportunity to pursue studies at the Doon School with financial assistance in the form of scholarship.

Last Date to Apply : 15-04-2025

Application mode: Online and offline via email at (admissions@doonschool.com)

Short Url: www.b4s.in/aj/DSSE2

buddy4study.com

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అడ్మిషన్స్



జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే మేనేజ్‌మెంట్ కోర్సులు చేయాలనే భావం స్థిరపడి పోయింది. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ ఇలా ఏ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన వారికైనా మేనేజ్‌మెంట్ కోర్సులు చేసే అవకాశం ఉంది. అలాగే ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటున్నవారు కూడా ఈ కోర్సులు చేసి కెరీర్‌లో మరింత ముందుకు వెళ్లగలుగుతున్నారు. కొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థల మేనేజ్‌మెంట్ కోర్సుల నోటిఫికేషన్ వెలువడింది. ఒకసారి పరిశీలించండి.

ఐపీఈ హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ 2025-27 విద్యా సంవత్సరానికి పీజీడీఎం ప్రోగ్రామ్‌లో ప్రవేశాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఆసక్తి గల అభ్యర్థులు 2025 మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు https://www.ipeindia.org/ వెబ్‌సైట్ చూడవచ్చు.

ప్రోగ్రామ్‌లు

పీజీడీఎం - పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్
పీజీడీఎం - మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
పీజీడీఎం - బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
పీజీడీఎం - ఇంటర్నేషనల్ బిజినెస్
పీజీడీఎం - హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్
పీజీడీఎం - బిజినెస్ అనాలసిస్

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ, క్యాట్/గ్మాట్/జీమ్యాట్/ మ్యాట్/ సీమ్యాట్/ ఏటీఎంఏ టెస్ట్ స్కోరు ఉండాలి.
ఎంపిక ప్రక్రియ: గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ
ఇంటర్వ్యూ తేదీ: 2025 ఏప్రిల్ 12

'నిట్' కురుక్షేత్ర

హరియాణ రాష్ట్రం కురుక్షేత్రలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీఏలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు 2025 మే 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు https://nitkkr.ac.in వెబ్‌సైట్ చూడవచ్చు.

అర్హత: గ్రాడ్యుయేషన్‌తోపాటు, క్యాట్/ సీమ్యాట్/ మ్యాట్ స్కోరు ఉండాలి.
ఎంపిక ప్రక్రియ: గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఉంటుంది.
చివరి తేదీ: 2025 మే 5
గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ తేదీ ప్రకటన: 2025 మే 8

ఐఐఎం బోధ్‌గయ

ఐఐఎం బోద్‌గయ, టీంలీజ్ ఎడ్యుటెక్‌తో కలిసి ఆన్‌లైన్ 'ఎగ్జిక్యూటివ్ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్'(ఈఎంబీఏ)ని డిజైన్ చేసింది. ఈ రెండు సంవత్సరాల ఆన్‌లైన్ కోర్సు మధ్య స్థాయి నుంచి సీనియర్ స్థాయిలో ఉన్న ఎగ్జిక్యూటివ్‌లకు ఉపయోగపడుతుంది. ఫైనాన్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్, స్ట్రాటజీ తదితర సబ్జెక్టులు ఇందులో ఉంటాయి. వివరాల కోసం https://iimb-gonline.in/ వెబ్‌సైట్ చూడవచ్చు.

JOBS

ఇండియన్ నేవీలో అగ్నివీర్



భారత నౌకాదళంలో అగ్నివీర్ ఖాళీల నియమకానికి నోటిఫికేషన్ వెలువడింది. ఎంపికైన వారికి 'ఐఎన్ఎస్ చిల్కా'లో శిక్షణ ఉంటుంది. 2025, 2026 బ్యాచ్‌లకు సంబంధించిన నోటిఫికేషన్ ఇది.

ప్రకటన పేరు: అగ్నివీర్(మెట్రిక్ రిక్రూట్-ఎంఆర్) ఖాళీలు
అర్హత: పదో తరగతి పాసైన అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
వయస్సు: 02/2025 బ్యాచ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు 2004 సెప్టెంబరు 1 నుంచి 2008 ఫిబ్రవరి 29 మధ్యలో జన్మించి ఉండాలి. 01/2026 బ్యాచ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు 2005 ఫిబ్రవరి 1 నుంచి 2008 జూలై 31 లోపు జన్మించి ఉండాలి. 02/2026 బ్యాంక్ కోసం దరఖాస్తు చేసుకునే వారు 2005 సెప్టెంబరు 1 నుంచి 2008 డిసెంబర్ 31లోపు జన్మించి ఉండాలి.
ఎంపిక ప్రక్రియ: నేవీ ఎంట్రెన్స్ ద్వారా షార్ట్ లిస్ట్ చేస్తారు. రాత పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్ష, వైద్య పరీక్ష ఉంటాయి.
పరీక్ష: ప్రశ్నపత్రం హిందీ/ఇంగ్లీష్ భాషల్లో ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం 50 మల్టిపుల్ ఆన్సర్ ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లీష్, సైన్స్, మేథ్స్, జనరల్ అవేర్‌నెస్ నాలుగు విభాగాలు పదో తరగతి స్థాయిలో ఉంటాయి.

దరఖాస్తుకు చివరి తేదీ: 2025 ఏప్రిల్ 10
ఎంట్రెన్స్ టెస్ట్: 2025 మే 25న
వెబ్‌సైట్ : https://www.joinindiannavy.gov.in/

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

సర్ ఐజాక్ న్యూటన్ (వర్ధంతి)



సైన్సు పితామహ'గా అభివర్ణించబడే సర్ ఐజాక్ న్యూటన్ 1643 జనవరి 4న లండన్‌లో జన్మించారు. ఆంగ్లేయ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఒక సిద్ధాంత కర్త, తత్వవేత్త కూడా. గురుత్వాకర్షణ శక్తి గురించి ఆయన మూడు గమన నియమాలను ప్రస్తావించారు. యాంత్రిక శాస్త్రానికి, ఆధునిక ఇంజనీరింగ్‌కు ఇదే పునాది. కెప్లర్ నియమాలకు, గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు. దీంతో సూర్యకేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలగి ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్తపుంతలు తొక్కింది. 1727 మార్చి 31న కన్నుమూశారు.

షీలా దీక్షిత్ (జయంతి)



షీలా దీక్షిత్ 1938 మార్చి 31న పంజాబ్ రాష్ట్రం కపూర్తలాలో జన్మించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగానే కాక దేశంలో సుదీర్ఘకాలం పాలన అందించిన మహిళా సీఎంగా పేరొందారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీనుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఇండియాచే 2008లో ఉత్తమ ముఖ్యమంత్రి గుర్తింపు పొందారు. 2019 జూలై 20న కన్నుమూశారు.

అక్టేవియో పాజ్ (జయంతి)



నోబెల్ పురస్కార గ్రహీత అక్టేవియో పాజ్ లొజానో 1914 మార్చి 31న మెక్సికోలో జన్మించారు. కవి, రచయితగా పేరొందారు. తన జీవితకాలంలో పలు సాహితీ అంశాలు, రచనలను ఇతర భాషలలోకి అనువాదం చేశారు. ఆయన రచనలపై మార్క్సిజం, బుద్ధిజం, హిందూయిజం ప్రభావం చూపాయి. 1981లో స్పానిష్' లో అత్యున్నత 'మిగెల్ డి సెర్వాంటెజ్ ప్రైజ్, 1982లో న్యూస్‌డట్ ఇంటర్నేషనల్ ప్రైజ్ ఫర్ లిటరేచర్ ఇతర గౌరవాలు అందుకున్నారు. 1998 ఏప్రిల్ 19న కన్నుమూశారు.

కోనేరు హంపి (పుట్టినరోజు)



'పద్మశ్రీ' గ్రహీత కోనేరు హంపి 1987 మార్చి 31న గుడివాడలో జన్మించారు. చదరంగం పోటీలలో 2019లో ఉమెన్స్ వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్‌గా నిలిచారు. 15ఏళ్లకే అంటే 2002లో 'గ్రాండ్‌మాస్టర్' హోదా సాధించిన ఘనత. ఫైడ్ ఉమెన్స్ గ్రాండ్ ప్రిక్స్ సిరీస్‌లో 2011-12, 2013-14, 2015-16 ఎడిషన్స్‌లో రన్నర్-అప్‌గా నిలిచారు. 2015లో వరల్డ్ టీమ్ చెస్ చాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించారు. అర్జున పురస్కారం, బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, 2024లో వరల్డ్ ర్యాపిడ్ ఛాంపియన్‌గా రెండోసారి నిలిచారు. ఇతర అవార్డులు సాధించారు.



కసాపురంలో గరుడ వాహనోత్సవం

గుంతకల్లు, మార్చి30(ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగను పురస్కరించుకుని కసాపురం దేవస్థానంలో ఆదివారం రాత్రి గరుడ వాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు. నెట్టికంటి మూల విరాట్టుకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీసీతారామ లక్ష్మణ సహిత అంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, గరుడ వాహనంపై అధిష్ఠింపజేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.



నాడు గోతులతో ఉన్న రోడ్డు

రోగం కుదిరింది..!



పూర్తయిన రోడ్డు నిర్మాణం

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన మంత్రి కేశవ్

పయ్యావుల చొరవతో గడేకల్లు బీటీ రోడ్డు పూర్తి

విడపనకల్లు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రోగాలు తెచ్చిన రహదారి మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో బాగుపడింది. మండలంలోని గడేకల్లు గ్రామంలో ఐదేళ్ల కిందట నిలిచిన పనులు ప్రస్తుతం బీటీ రోడ్డు వేయడంతో ముగిశాయి. ఈ రోడ్డు పనులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసినా పట్టించుకోలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 11న 'ఆంధ్రజ్యోతి'లో రోగాలు తెచ్చి రహదారి శీర్షికన ఓ కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో రోడ్డు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో సీజీఆర్ కన్‌స్ట్రక్షన్ వారు రోడ్డు పనులు చేపట్టారు. వారం రోజుల కిందట గడేకల్లు గ్రామంలో బీటీ రోడ్డు (తారురోడ్డు) పనులు చేపట్టి పూర్తి చేశారు. దీంతో గడేకల్లు, డొనేకల్లు గ్రామాల ప్రజలకు దుమ్ము, దూళి సమస్య పూర్తిగా తీరి పోయింది.

కన్నుల పండువగా తెప్పోత్సవం



తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్యేక అలంకరణలో ముసలమ్మ

బుక్కరాయసముద్రం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని చిక్కవడాయార్ చెరువులో ఆదివారం నిర్వహించిన ముసలమ్మతల్లి తెప్పోత్సవం కన్నుల పండువగా సాగింది. ముసలమ్మతల్లి దేవాలయం కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ తెప్పోత్సవంను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. చెరువులో దాదాపు మూడు కిలోమీటర్ల మేర జరిగిన ఈ తెప్పోత్సవం ఆద్యంతం ఆసక్తిగా సాగింది.



స్వామి, అమ్మవార్లకు ఊంజల సేవ నిర్వహిస్తున్న అర్చకులు

నయనమనోహరం

కదిరి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వా మి ఊంజలసేవ ఆదివారం నయన మనోహరంగా సాగింది. ఉగాది ప ర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలోని రంగమండపంలో భూదేవి, శ్రీదేవి సమేతుడైన శ్రీవారికి ఊంజల సేవ నిర్వహించారు. శ్రీవారు, అ మ్మవార్లకు అర్చకులు నిత్యాది పూజలు, కైంకర్యాలు చేశారు. పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊయలపై ఆశీనులు గావించారు. ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం అర్చకులు పంచాంగ పఠనం చేశారు.

2 నుంచి స్లాట్ బుకింగ్

బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుక్కపట్నం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏప్రిల్ 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి ఆదివారం ప్రకటనలో తెలిపా రు. ఈ విధానంతో ప్రజలకు పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదన్నారు. రోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రజలు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. నిర్దిత సమయంలో వచ్చి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించుకుని, వెళ్లవచ్చన్నారు. త్వరలో జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు.

ఏఐ సాంకేతికతతో ఐపంప్‌నెట్ సుస్థిర సేవలు

బెంగళూరు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): దేశంలో పంపింగ్ సిస్టమ్‌లో పేరొందిన పంప్ అకాడమీ ప్రధాన ఉత్పత్తి అయిన ఐపంప్‌సెట్ గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఏఐ, ఐఓటీ సాంకేతికతతో ఐపంప్‌నెట్ రూపొందించినట్టు కంపెనీ చైర్మన్ అనిల్‌సేథి తెలిపారు. ఐపంప్‌నెట్ కేవలం సాంకేతికత కాదని పంప్ నిర్వహణ, కార్యాచరణ, స్థిరత్వం, ఆవిష్కరణలు, సామర్థ్యం యొక్క భవిష్యత్తు అన్నారు. ఈమేరకు శనివారం బెంగళూరులో ఒక ప్రకటన విడుదల చేశారు. బెంగళూరులో జలమండలి, ముంబైలో బృహన్ ముంబై మునిసిల్ కార్పొరేషన్ వంటి సంస్థలు ఐపంప్‌నెట్ వినియోగదారులుగా ఉన్నారన్నారు. ఇండియాస్ బెస్ట్ పంపింగ్ ఆప్టిమైజేషన్ టెక్నాలజీ ఆఫ్ ది ఇయర్‌గాను, ఆసియాస్ బిజినెస్ అండ్ లీడర్‌షిప్ అవార్డులు దక్కడం మరింత బాధ్యత పెంచిందని అభిప్రాయపడ్డారు.



జ్ఞాపికలతో విద్యార్థులు

సాంకేతికతకు అనుగుణంగా

నైపుణ్యం పెంచుకోవాలి

శిడ్లఘట్ట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సాంకేతికయుగంలో పోటీ పెరిగిందని ఇందుకు అనుగుణంగా నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం పిల్లల్లో ఉందని కౌశల్యాభివృద్ధి మండలి ఎండీ ఎన్ నాగరాజ్ అభిప్రాయపడ్డారు. తాలూకాలోని బశెట్టిహళ్ళిగేట్ సమీపానగల విద్యాసిరి క్యాంపస్ సాయింటర్నేషనల్ వసతి పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ఐసిరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్, ఐఐటీ సహా ఉన్నతవిద్యకోసం ప్రవేశ పరీక్షల కోచింగ్‌కు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. రాజస్థాన్, హైదరాబాద్ సహా ఇతర నగరాలకు వెళ్లి శిక్షణ పొందుతున్నారని ఇటువంటి తరుణంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పాఠశాల స్థాయినుంచే లభించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. నగర విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలు గ్రామీణ విద్యార్థులకు అందడం లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ తదితర మహానగరాలలో గ్రామీణ విద్యార్థులకు సమాన అవకాశం లభిస్తున్నాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ కార్యదర్శి మంజునాథ్, భరతనాట్య జాతీయ పురస్కార గ్రహీత హరిప్రియ హోసమని, కామెడి కిలాడి హాస్యనటుడు సూరజ్, హాస్యనటి దీపికగౌడలను సత్కరించారు. సంస్థకు చెందిన దీప మంజునాథ్, దిబ్బూరహళ్ళి ఏఎస్సై శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు



ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

బాగేపల్లి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రంజాన్ పురస్కరించుకుని ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి నేతృత్వంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కల్పించారు. కొడికొండ రోడ్డులోని జామియా షాదిమహల్‌లో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం ప్రముఖులు ఆత్మీయంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువులకు ఉగాది ఎంత ముఖ్యమో ముస్లింలకు రంజాన్ పండుగ అంతటి ప్రముఖమైనదన్నారు. ముస్లింలు పవిత్రంగా ఉపవాసదీక్ష చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ వర్ణి, పురసభ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు నంజుండప్ప, గడ్డం రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త... కొత్తగా

ఉట్టిపడిన ఉగాది శోభ

కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు

ఆకట్టుకున్న పంచాంగశ్రవణం, సాంస్కృతిక ప్రదర్శనలు



సాంస్కృతిక కార్యక్రమాల్లోని ఓ దృశ్యం



ఉగాది వేడుకలకు ఎద్దులబండిలో కలెక్టరేట్‌కు వస్తున్న కలెక్టరు, జేసీ, ఆర్డీఓ



ఉగాది ఉత్సవాలకు సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన కలెక్టర్, జేసీ ఇతర అధికారులు



పంచాంగం వినిపిస్తున్న వేద పండితుడు


అనంతపురం టౌన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉగాది ఉత్సవాలను ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగం ఆదివారం అట్టహాసంగా నిర్వహించింది. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ఉగాది వేడుకలను తెలుగింటి సంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించారు. కలెక్టరు డాక్టరు వినోద్‌కుమార్, జాయింట్‌కలెక్టరు శివనారాయణశర్మ, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు తెల్లచొక్కాలు, పంచెకట్టి, కండువాలు వేసుకొని ఎద్దుల బండిని తోలుకుంటూ కలెక్టరేట్‌లో జరుగుతున్న ఉగాది వేడుకలకు హాజరుకావడం అందరినీ ఆకట్టుకుంది. వేడుకలకు హాజరైన వివిధశాఖల జిల్లా ఉన్నతాధికారులు, పార్టీల ప్రజాప్రతినిధులు, సేవారంగాల ప్రతినిధులు సైతం సంప్రదాయ దుస్తులను ధరించి వేడుకలకు హాజరుకావడం మరింత ఆకట్టుకుంది.

సీఎం ఆశయాలకు అనుగుణంగా పని చేద్దాం: కలెక్టరు

రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో తపన పడుతున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని అధికారులకు కలెక్టరు వినోద్‌కుమార్ సూచించారు. కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ విశ్వావసు నామ ఉత్సవాలను అనంతలో ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా చేపట్టాల్సి ఉందన్నారు. హార్టికల్చర్‌లో జిల్లా తలసరి ఆదాయం రాష్ట్రంలోని గోదావరి ప్రాంతాల కన్నా ఎక్కువగా ఉందన్నారు. మరింత సంతృప్తి స్థాయికి తీసికెళ్లేందుకు కలిసి పని చేద్దామన్నారు. అన్నిరంగాలల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వసంతబాబు, డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి, ఆనంద్, రామ్మోహన్, సీపీఓ అశోక్‌బాబుతోపాటు వివిధశాఖల ఉన్నతాధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. దివ్యశ్రీ, కావ్య, శుభమంగల ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి, అన్నమాచార్యుల కీర్తనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కవులు ఏలూరు యంగన్న, రాజారాం, చంద్రశేఖర్‌శాస్త్రి, వెంకటేశ్వరప్రసాద్, వన్నప్ప నిర్వహించిన కవిసమ్మేళనం ఆసక్తిగా సాగింది. వేదపండితులు సీతారామమోహన్‌శర్మ ఉగాది పండుగ సందర్భంగా భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర ప్రగతి తదితరవాటి గురించి తెలియజేశారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1592.15	1,580.85
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	0	0
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	7,066	860
నీటి నిల్వ (టీఎంసీలు)	12.92	4.90


ఆంజనేయ స్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

విశ్వావసుకు ఘన స్వాగతం

● ఘనంగా ఉగాది ● కిటకిటలాడిన ఆలయాలు ● ఆంజనేయస్వామి రథోత్సవాల్లో భక్తుల సందడి


దేవలాపురం ఆంజనేయస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బళ్లారి సిటీ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సంబరాలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మామిడి ఆకుల, వేప ఆకుల తోరణాలను వాకిళ్లకు అలంకరించారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నగరంలోని పలు ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. నగర ఆరాధ్యదైవం క నక దుర్గమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వరుసలలో నిలబడి తమ కోరికలు నెరవేరాలని దేవున్ని ప్రార్థించుకున్నారు. చిన్నదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిల్లర్‌పేటలోని మల్నాడుదుర్గమ్మను వేప ఆకులతో వివిదరకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. బెంగళూరు రోడ్డులోని వాసవీ ఆలయంలో వాసవీ మాతను విశేషాలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చింది. నగరంలోని అభయాంజనేమస్వామి ని కూడా భక్తులు దర్శించుకున్నారు. పలువురు ఉగాది పచ్చడిని(బేవు బెల్లం) పంచుకుని శుభాకంక్షలు తెలుపుకున్నారు.

దేవలాపురంలో..

కంప్లి(ఆంధ్రజ్యోతి): తాలుకా సమీపంలోని దేవలాపురం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఆంజనేయస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటా కలశాలతో మహిళలు దేవస్థానానికి వెళ్లి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఎదురు బసవన్న కట్ట వరకు రథోత్సవాన్ని ఊరేగించారు. ఈ రథోత్సవంలో మెట్రి, ధరోజీ, జవుకు, దేవసముదద్రం, కంప్లి, బళ్లారి, సండూరు, గంగావతి, హోస్పేట్, సిరుగుప్ప తదితర గ్రామాలు పట్టణాల నుండి తరలివచ్చారు.



అలంకరణలో కనకదుర్గమ్మ, బెంగూళూరు రోడ్డులోని వాసవీ మాత


అలంకరణలో ఎర్రితాత


వరదాంజనేయస్వామిప్రత్యేక పూజలు

ఎర్రితాత ఆలయంలో ప్రత్యేక పూజలు

బళ్లారిరూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): తాలుకాలోని చేళగుర్కి ఎర్రితాత ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకాలంకరణ, అర్చన, అభిషేకం నిర్వహించినట్లు ఆలయ కమిటీ పదాధికారులు తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా భక్తాదులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అభయ వరదాంజనేయస్వామికి పండుగ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని వెంకటేశ్వర నగర్‌లో వెలసిన వరదాంజనేయ స్వామికి ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ధనుంజయ తెలిపారు.



పూజలందుకుంటున్న చిన్నదుర్గమ్మ, మిల్లర్‌పేట మల్నాడు దుర్గాదేవి

వైభవంగా తాయమ్మదేవి రథోత్సవం

సిరుగుప్ప, మార్చి 30(ఆంధ్రజ్యోతి): తాయమ్మదేవి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. పట్టణంలోని ఆదోని రోడ్డుమార్గంలో వెలసిన తాయమ్మదేవి రథోత్సవం మేళతాళాలు, డోలు ఢమరుకలతో ఆలయం నుంచి ఎదురు బసవన్న వరకు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఉత్సవంలో పాల్గొని పూలు, పండ్లు విసిరి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రధాన అర్చకులు పత్తార్ శ్రీనివాస, ప్రవీణ్ అమ్మవారికి వెండి కవచంతో పూలమాలలతో అలంకార సేవలు చేశారు. విజయనగర కాలనీ యువతీ యువకులతో కోలాటప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు జగన్మోహన రావు, తాలుకా ప్రజలు పాల్గొన్నారు.


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా ఆంజనేయస్వామి

రథోత్సవం

తోరణగల్లు, మార్చి 30 (ఆంధ్ర జ్యోతి) : సండూరు తాలుకా తోరణగల్లు రైల్వే స్టేషన్‌లో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయమే స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రసాదం అందించారు. సాయంకాలం ఘనంగా డప్పులతో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తాదులు విరివిగా కదిలివచ్చారు.


ప్రత్యేకాలంకరణలో ఆంజనేయస్వామి

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గంగావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా పగి వేషధారులు పలు నాటకాలతో స్థానికులను అలరించారు. పగటిపూట ప్రదర్శకులు సత్యహరిశ్చంద్ర, రామాయణం,బస్మాసుర మోహిని, సుందర ఉపసుంద, సింధూర లక్ష్మణ, ఇతర నాటకాలను ప్రదర్శిస్తారు. వారు ఒక్కొక్క గ్రామంలో ఐదు రోజులు నాటకాలు ప్రదర్శిస్తారు. ఉగాది,దీపావళి సమయంలో మాత్రమే నాటకాలు ప్రదర్శిస్తారు. రామగిరియప్ప,సురేశ్‌సంకన్న, శాంతప్ప, దుర్గప్ప,రాజప్ప, శంకర్‌లింగ,హుసేని,చిన్ను, హనమంత సంకన్న, సిద్దుసంకన్న, అజ్జప్ప కళాకారుల బృందం మారువేష కళకు ప్రాణం పోశారు.


ఉగాది సందర్భంగా నాటకంలో పాల్గొన్న కళాకారులు

చారిత్రక పోరాటానికి కేంద్రం దిగి రావాల్సిందే

● ఎయిమ్స్ పోరాట సమితి కన్వీనర్ డా.బసవరాజ్ కళస ● 1053వ రోజుకు చేరిన నిరసన


ఎయిమ్స్ నిరవధిక దీక్షలో పాల్గొన్న పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు

రాయచూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు కోసం సాగుతున్న చారిత్రక పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగి రావాల్సిందేనని ఎయిమ్స్ పోరాట సమితి కన్వీనర్ డాక్టర్ బసవరాజ్ కళస అన్నారు. రెండున్నర ఏళ్లుగా నిరవధిక సమ్మె కొనసాగుతున్నా కేంద్ర ప్రభుత్వం రాయచూరుకు ఎయిమ్స్ మంజూరు చేయకుండా జాప్యం చేస్తుండడం ఆశ్చర్యకరమన్నారు. నగరంలోని మహాత్మ గాంధి స్టేడియంలో నిర్వహిస్తున్న ఎయిమ్స్ నిరవధిక సమ్మె దీక్ష శిబిరంలో ఆదివారానికి 1053వ రోజుకు చేరింది. పండగరోజు సైతం తమ ఆందోళన కొనసాగిన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బసవరాజ్ కళస, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికగా ఉన్న ఎయిమ్స్‌ను మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేమో అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఎయిమ్స్ మంజూరుకు సమ్మతించిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ఎందుకు ప్రయత్నం చేయడం లేదని నిలదీశారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా రాయచూరు జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు కోసం నాయకులందరూ ముఖ్యంగా ఇక్కడి ప్రజాప్రతినిధులు తమవంతు పాత్ర పోషించాలని పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో

దంపతుల మృతి

పావగడ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): పొట్టకూటి కోసం వలసబాట పట్టి ఉగాది పర్వదినానికి స్వగ్రామానికి వస్తుండగా కొరటగెరె సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో శివమ్మ(34), రమేష్(40)అనే దంపతులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు సిద్దాపురం గ్రామానికి చెందిన రమేష్, శివమ్మ బెంగళూరులోని ఒక ఫ్యాక్టరీలో పని చేస్తూ ఉగాది పండగ కోసం శనివారం రాత్రి ద్విచక్ర వాహనంలో పావగడకు వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికకక్కడే మృతిచెందారన్నారు. దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పండుగ రోజున దంపతులిద్దరు మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

చిన్నారులకు చేయూత


వాటర్ ట్యాంకు అందిస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్ వివేక్ పాటిల్

కంప్లి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో, పట్టణాల్లో బుద్ధి మాంధ్య పిల్లలకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని స్కిల్ సంస్థ కార్య అధ్యక్షుడు ఉమాపతి తెలిపారు. శనివారం కంప్లి పట్టణం కురుగోడు రోడ్డులోని బుద్ధి మాంధ్య పాఠశాల పిల్లలకు శనివారం కెనరా బ్యాంకు సీఎస్ఆర్ నిధులు ద్వారా ఫిల్టర్ వాటర్ ట్యాంకు బ్యాంకు మేనేజర్ వివేక్ పాటిల్ అందించారు. కార్యక్రమంలో స్థాయీ సమితి అధ్యక్షుడు ఉస్మాన్ పంపాపతి, పాత్రికేయుల సంఘం అధ్యక్షులు వీరేష్, బసవరాజు స్వామి, రాధ, మెహబూబీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు.. జేడీఎస్‌లో చేరిక

సిరుగుప్ప, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జేడీఎస్‌లో చేరారు. టెక్కలకోట పట్టణంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని జేడీఎస్ తాలుకా అధ్యక్షుడు శివనారాయణ సమక్షంలో వారు పార్టీలో చేరారు. దేవరమనె పక్కీరప్ప, గాదెలింగప్ప, హంపన్న, ఓబుళేసు, దుర్గప్ప, సన్న సిద్దప్పలను కాంగ్రెస్ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


జేడీఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

వైభవంగా చౌడేశ్వరీదేవి

రథోత్సవం

లేపాక్షి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌళసముద్రం గ్రామంలో వెలసిన చౌడేశ్వరీదేవి రథోత్సవాన్ని ఆదివారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పూలతో అలంకరించి రథంపై అధిష్ఠింపజేసి, పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మేళతాళాల మధ్య అమ్మవారు పురవీధుల్లో ఊరేగారు.


రథోత్సవానికి హాజరైన భక్తులు

డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ


వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్న అధికారులు

కంప్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బండ్లు నడపరాదని ఎస్ఐ మౌనేష్ రాథోడ్ తెలిపారు. ఆదివారం అయ్యనహళ్లి గ్రామంలో ఎస్ఎల్ఆర్ మెటల్స్ సీఎస్ఆర్ సామాజిక మిత్ర యోజన కింద యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ముఖ్యంగా యువత బండి నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఆర్ ఆఫీసర్స్ వాహన డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

దొంగను బంధించిన రైతులు

చిలమత్తూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): పొలానికి రక్షణగా వేసిన ఇనుప కంచెను కొందరు వ్యక్తులు చోరీ చేస్తుండగా పొలం యజమానులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మండలంలోని కనిశెట్టిపల్లికి చెందిన గణేష్, నవీన్ కుమార్ తన పొలంలో బోరుబావి తవ్వి వ్యవసాయానికి సిద్ధం చేసుకుంటున్నాడు. పొలంలో రాతి కుసాలు నాటి ఇనుప డైమండ్ మెష్‌ను కంచెగా ఏర్పాటుచేసుకున్నాడు. దీనిని గుర్తించిన కొందరు వ్యక్తులు శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఇనుప కంచెను వంద అడుగుల వరకు కత్తిరించారు. ఈ సమయంలో యజమాని గణేష్ నవీన్ కుమార్ అక్కడికి రావడంతో దుండగులు పరుగులు పెట్టారు. వారిలో ఒక వ్యక్తి కొంత దూరం వెళ్లి దాచుకోవడానికి ప్రయత్నించగా పట్టుబడ్డాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. జరిగిన చోరీని పోలీసులకు వివరించి వ్యక్తిని పోలీసులకు అప్పగించారు.


ట్యాంకర్ల వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

వాటర్ ట్యాంకర్ రూ.600

కంప్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిధిలోని కుడితిని పట్టణాల్లో పలువార్డుల్లో అప్పుడే నీటి ఎద్దడి తీవ్రమయ్యింది. ప్రజలు రూ.600 పెట్టి ట్యాంకర్లతో నీటిని కొనాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు పట్టణ పంచాయతీ ముఖ్య అధికారులకు తెలిపిన నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. 19వ వార్డు సాయిరాం కళానిలో సుమారు నాలుగు నెలల నుండి వార్డులోకి సక్రమంగా నీరు అందలేదన్నారు. ఈ నీటి సమస్య వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సందర్భంగా గోవిందప్ప మాట్లాడుతూ ఉగాది పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. కానీ మా కాలనీలో నీటి సమస్య వల్ల కాలనీ నీరు సమస్యతో నిరుత్సాహంతో పండుగ వేడుకలకు దూరంగా వుండే పరిస్థితి ఏర్పడింది. ట్యాంకర్లతో కొనుగోలు చేసుకుని నీటిని ఉపయోగించుకుంటున్నామన్నారు. ఒక్కో ట్యాంకు రూ. 600 నుండి రూ. వెయ్యికు కొనుగోలు చేస్తున్నా మన్నారు. మాకి ఈ కష్టాలు ఎప్పుడు తప్పుతాయన్నారు. విషంపై స్థాయి సమితి అధ్యక్షులు రాజశేఖర్‌కు తెలియజేశామన్నారు. అనంతరం స్థాయిసమితి అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ సాయిరాం కాలనీ ప్రజలు నీటి సమస్యపై తెలియజేశారు. ఈ రోజే గ్రామానికి వచ్చిందన్నారు. వెంటనే అధికారులకు వాటర్ సిబ్బందులకు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సాయిరామ్ కాలనీలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఇకపై 19 వార్డుల్లో నీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. గతంలో తాము పట్టణ పంచాయతీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పట్టణానికి నీటి సమస్య తలెత్తకుండా ఒక్క ట్యాంకర్ సిద్దంగా వుంచామన్నారు. కానీ అధికారులు ట్యాంకర్ ఉపయోగించకుండా దిష్టిబొమ్మలు వుంచామన్నారు. అలాగే మూడో వార్డు బుడగ జంగం కాలనీలో ఏసీసీసీఎస్ఆర్ నిధులతో ఒక బోరును కూడా వేయించాను. వేయించి ఏడు నెలల పాటు అయ్యింది కానీ అధికారులు ఆ బోరులో ఒక మోటారు కూడా సిద్దం చేయలేదన్నారు. మూడవ వార్డులో కూడా నీటి సమస్యనే వుండిపోయిందన్నారు. ఇప్పటికైనా పట్టణంలో ప్రజలను దృష్టిలో వుంచుకుని ప్రతి వార్డులో అధికారులు, నీరు సిబ్బంది సర్వే చేపడుతూ ఏ వార్డులో ఎక్కటి వరకు నీరు అందుతాయో లేదో అని తెలుసుకుని నీటి సమస్య తలెత్తుకుని చూడాలని తెలిపారు. చంద్ర, తిప్పమ్మ, మల్లమ్మ, గాలెమ్మ, గాయత్రి, సరోజ, సుశీలమ్మ, నాగరాజు, అనసూయ, గోవిందప్ప, సాయిరాం కాలనీ ప్రజలు తెలిపారు.


నాలుగు నెలలుగా వార్డుకి నీరు రాలేదంటున్న మహిళలు